విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, మే 2023

పట్టణ మౌలిక సమస్యలు తీర్చండి

– మున్సిపల్ కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు నిరసన..

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలో అనేక సంవత్సరాలుగా ధర్మవరం గేటు కసాపురం బ్రిడ్జి ఫ్లై ఓవర్ ,అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తామని అనేక ప్రభుత్వాలు హామీలతోనే సరిపోయిందని చేసింది ఏమీ లేదని సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం సందర్భంగా పట్టణ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద పట్టణ మౌలిక సమస్యలపై నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో మెయిన్ రోడ్డు మొత్తం 60 అడుగుల రోడ్డుగా వెడల్పు చేయాలని అన్నారు. మెయిన్ రోడ్డు ఇరుపక్కల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మెయిన్ రోడ్లమీదగా మరుగుదొడ్లు ,మూత్ర విసర్జన లు ఏర్పాటు చేయాలని అన్నారు. కసాపురం రైల్వే బ్రిడ్జిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి గా ఏర్పాటు చేయాలన్నారు. ధర్మవరం గేట్ దగ్గర భూగర్భ రహదారిని ఏర్పాటు చేయాలన్నారు. కసాపురం రోడ్డు వీధులు మాదిరిగా గుత్తి, ఆలూరు, బళ్లారి ,ఉరవకొండ రోడ్లను వెడల్పు చేసి డివైడర్లను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ ,సిఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఏఐటియు సి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, ఏపీ మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయమ్మ, సిపిఐ నాయకులు మల్లయ్య, దౌల, బాబా ఫక్రుద్దీన్, చిదంబరం, ఏఐవైఎఫ్ నాయకులు వంశీకృష్ణ, నందు, ఏఐఎస్ఎఫ్ నియోజవర్గం కార్యదర్శి వెంకట్ నాయక్, ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్, అఖిల్,హమాలీలు పాల్గొన్నారు.

విద్యుత్ కోతల వల్ల ప్రజలకు ఇబ్బందులు

విశాలాంధ్ర- ఉరవకొండ : రాష్ట్ర తెలుగుదేశంపార్టీ, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాలతో మంగళవారం ఉరవకొండలో తెలుగుదేశం పార్టీ నాయకులు అప్రకటిత విద్యుత్ కోతలు మరియు పెంచిన చార్జీలకు నిం సనగా స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో విపరీతంగా విద్యుత్ చార్జీలను పెంచారని దీనికి తోడు ఎండాకాలంలో అప్రకటిత విద్యుత్ కోతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారని పేర్కొన్నారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో చార్జీలు పెంచకుండా 24 గంటలు పాటు కూడా విద్యుత్ సరఫరా అందించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని వారి పేర్కొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-శెట్టూరు : బాల్య వివాహాల నియంత్రణకు అన్నిశాఖల అధికారుల సమష్టిగా కృషి చేయాలని తహసిల్దార్ ఫణికుమార్ సూచించారు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం బాల్య వివాహల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ విద్య అవశ్యకతను తల్లిదండ్రులకు వివరించి పిల్లలను ఉన్నత చదువు చదివించేలా ప్రోత్సహించాలని అన్నారు బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధిస్తామన్నారు ఎక్కడైనా మైనర్ పెళ్లిలు జరిగితే 1098 లేదా 100 కాల్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీమతి లక్ష్మీదేవి , ఇంచార్జ్ ఎంపీడీవో గంగావతి, సీడీపీవో వనజ అక్కమ్మ,వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప సూపర్వైజర్లు రాధమ్మ, ఎస్సై యువరాజ్, డాక్టర్ వేణు కార్తికేయ హెల్త్ సూపర్వైజర్లు, సర్పంచులు ఎంపీటీసీలు ,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ కార్యదర్శి గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు, సీపీఐ నాయకుల మధ్య తోపులాట

► సీపీఐ నాయకులు ప్రభుత్వ అద్దాలను ధ్వంసం చేశారని అక్రమ కేసు

► 8 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట పోలీసులు సీపీఐ నాయకుల మధ్య తోపులాట ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముందస్తు సమాచారంతో డిఎస్పి నర్సింగప్ప పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కౌన్సిల్ జరుగుతున్న సమావేశం సీపీఐ నాయకులు అడ్డుకోకుండా తలుపులను మూసేశారు. అయితే పట్టణ మౌలిక వసతులు కల్పించాలంటూ నిరసనలు తెలుపుతున్న సీపీఐ నాయకులు పట్టణ మౌలిక సదుపాయాల వినతిపత్రాన్ని సమర్పించేందుకు మున్సిపల్ కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లేందుకు ప్రయత్నించిన సీపీఐ నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. అయితే ఒకరి కొకరు 25నిమిషాల పాటు పోలీసులు సీపీఐ నాయకుల తోపులాట నేపథంలో మున్సిపల్ కార్యాలయం అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఉద్రిక్తత వాతావరణం ఏర్పడడంతో పోలీసులు సీపీఐ నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటన స్థలానికి హుటాహుటిన డిఎస్పి నరసింగప్ప చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సీపీఐ నాయకులు 8 మందిపై ప్రభుత్వ అద్దాలను ధ్వంసం చేశారని అధికార పార్టీ నాయకుల ప్రోద్భలంతో కేసులు బనాయించి సెక్షన్ 341, 448, 353, 427, కింద, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయుడు, సీపీఐ సహాయ కార్యదర్శి ఎస్ఎమ్ బి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఎఐటియూసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సీపీఐ రూరల్ కార్యదర్శి రామురాయల్, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ,క్రిష్ణలను రిమాండ్‌కు తరలించారు.

కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి ఆశయాలను కొనసాగించాలి

– నేడు ఆయన 28వ వర్ధంతి

విశాలాంధ్ర-ఉరవకొండ : పేదల పక్షపాతిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కామ్రేడ్ రాకెట్ల నారాయణ రెడ్డి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఉరవకొండ తాలూకాలోని రాకెట్ల గ్రామంలో జన్మించిన వై. నారాయణ రెడ్డి విద్యార్థి దశ నుండే వామపక్ష భావాలు వైపు ఆకర్షితులయ్యారు. ధనిక రైతు కుటుంబంలో జన్మించిన తన జీవితం పేదల సంక్షేమం కోసం సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి కృషిచేసిన ఆదర్శనీయులు 1945 లో ఉరవకొండలో విద్యార్థుల ఉద్యమంలో పనిచేశారని 1950 సంవత్సరంలో అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా పనిచేసి విద్యార్థి సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరింప చేశారు. దళిత విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ కావాలని నారాయణ రెడ్డి పోరాటాలను నిర్వహించి సాధించుకోవడం జరిగింది విద్యార్థి దశ ముగిసిన తర్వాత కమ్యూనిస్టు రాజకీయాలలో పూర్తిగా నిమగ్నమయ్యారు 1963 లో అధికశిస్తు నిర్మూలన కోసం జరిగే సత్యాగ్రహంలో పాల్గొని అరెస్ట్ కావడంతో గుత్తి సబ్ జైలుకు తరలించడం జరిగింది ఉరవకొండ ప్రాంతంలో పార్టీని బలోపేతం చేయడానికి గ్రామాలలో వ్యవసాయ కూలీలు. పేద రైతులు, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి. పాఠశాల సంక్షేమ హాస్టల్లో కోసం ఎన్నో పోరాటాలను నిర్వహించి సాధించుకోవడం జరిగింది పార్టీపై నిషేధం అమలైన రోజుల్లో ప్రభుత్వం అరెస్టు చేసి చాలా కాలం జైల్లో పెట్టింది. రాకెట్ల సింగల్ విండో ప్రెసిడెంట్ గా పనిచేసి రైతులుకి అందుబాటులో అనేక కార్యక్రమాలు చేపట్టారు ఉరవకొండ తాలూకా సిపిఐ పార్టీ కార్యదర్శిగా చాలా సంవత్సరాలు పనిచేశారు. చల్లవల్లి జమిందార్లపై జరిగిన భూ పోరాటం తర్వాత జరిగిన అతిపెద్ద భూ పోరాటం కౌకుంట్లలో నారాయణ రెడ్డి నాయకత్వంలో జరిగింది. ఈ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులైన చంద్ర రాజేశ్వరరావు, నల్లమల గిరిప్రసాద్. ఆంజనేయ శాస్త్రి నీలం రాజశేఖర్ రెడ్డి, వి కే ఆదినారాయణ రెడ్డి, సదా శివన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి స్పందించి అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కౌకుంట్లలో 1200 ఎకరాల భూమిని స్వయంగా. భూ సమారాధన. పేరుతో పేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పటి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి దాసరి నాగభూషణం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కొరటాల సత్యనారాయణ కూడా పాల్గొనడం విశేషం ఈ పోరాటం జిల్లాలో కమ్యూనిస్టుల ప్రతిష్టను మరింతగా పెంచింది దేవాలయ భూములు పంపిణీ కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక కష్టాలను ఎదుర్కొన్నారు నారాయణ రెడ్డి ఎంతో సౌమ్యుడు. వ్యక్తిగతంగా ఏ ఒక్కరి పట్ల శత్రుత్వభావంతో ఉండేవారు కాదు. ఎదుటివారి కష్టాలను తన కష్టాలుగా చూసే సున్నితమైన మనిషి. కమ్యూనిస్టు పార్టీ విధానాలను అమలు చేయడంలో ఆదర్శంగా ఉండేవారు. ప్రజలతో నిత్యం కలిసిపోయి వారు అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ కి వెళ్లడం ఆయన జీవన విధానంగా మారింది. పేదలలో ఆయన పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేని భూస్వాములు ఆయనను ప్రత్యక్షంగా ఎదుర్కోలేక దొంగ దెబ్బ తీశారు. భూస్వాములు తోడ్పడుతో 1995 మే 24న నారాయణ రెడ్డి తో పాటు వారి కుమారుడు రవీంద్రనాథ్ రెడ్డిని కూడా అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఆయనను భౌతికంగా హత్య చేసిన ఆయన పోరాటాల ద్వారా సాధించిన ఫలితాలు ప్రజల పొందుతున్నంతకాలం ప్రజల గుండెల్లో ఆయన జీవించే ఉంటారు. నేడు ఉరవకొండలో వర్ధంతి కార్యక్రమం కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి 28వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఉరవకొండ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కేశవరెడ్డి తాలూకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, ఏఐటి యుసి నాయకులు చెన్నారాయుడు, పార్టీ సీనియర్ నాయకులు శివన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నారాయణరెడ్డి యొక్క అభిమానులు పాల్గొనాలని వారు తెలిపారు

48 గంటలు గడిచిన విద్యుత్ ఇవ్వరా?

విశాలాంధ్ర- రాయదుర్గం రూరల్ : రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో 48 గంటలుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆదివారం సాయంకాలం నాలుగు గంటలకు ఈదురు గాలులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది అప్పటినుంచి మంగళవారం సాయంకాలం వరకు విద్యుత్ పునరుద్ధరణ కాలేదు దీంతో కనీసం త్రాగడానికి కూడా నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అధికారులను కరెంటు ఎప్పుడు వస్తుందని అడిగితే మరమ్మత్తులు చేస్తున్నాం అని నిర్లక్ష్య సమాధానం. లైన్ మెన్ ను అడిగితే మాకు వర్క్ ప్రెజర్ ఎక్కువగా ఉంది మూడు గ్రామాలు కలిసి నేనొక్కడినే లైన్మెన్ నా చేత కావడం లేదంటూ దండం పెడుతున్నాడు మల్లాపురం రైతులు అధికారులను అడిగి వేరే లైన్మెన్ నీ వేయించుకోవాలని అని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నాడు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మల్లాపురం గ్రామంలో విద్యుత్ పునరుద్ధరణ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని స్థానిక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల నందు 2023 -24 సంవత్సరములకు సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ జి గంగాధర్ మంగళవారం తెలిపారు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ బైపీసీ సిఇసి ఎంఈసి గ్రూపులో ఉంటాయని విద్యార్థులు ఈనెల మే 22 నుండి జూన్ 7వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు నకలు పాఠశాల నందు సమర్పించాలని తెలిపారు. ఓసి బిసి ఈ బీసీ విద్యార్థులకు 200 రూపాయలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 150 రూపాయలు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతిలో సాధించిన మార్పులు ప్రతిపాదనంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు ఉరవకొండ విద్యార్థినీలు ఎంపిక

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన కె దేవి 975 ఎంపీసీ, ఆర్ పూజిత 910 ఎంపీసీ, స్రవంతి 770 హెచ్ ఈసి విద్యార్థినిలు జగనన్న ఆణిముత్యాల కార్యక్రమానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మమత తెలిపారు. మంగళవారం ఉరవకొండలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా కూడా తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ కళాశాలకు దీటుగా విద్యను బోధిస్తున్న ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను చేర్పించాల్సిన అవసరము బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థినీలకు ఈనెల 25న జరిగే ముఖ్య అతిథుల సమావేశంలో ఒక్కో విద్యార్థికి 15 వేల రూపాయలు నగదుతో పాటు మెమొంటో అందించి సత్కరిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలను సీజ్ చేయాలి

విశాలాంధ్ర - బ్యూరో అనంతపురం: నగరంలోని జిల్లా కలెక్టరేట్ కు కూత వేటు దూరంలో ఉన్న రఘు సైనిక్ ఇంటర్నేషనల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుళ్ళాయ్ స్వామి, చిరంజీవి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం రఘు సైనిక్ పాఠశాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా గత సంవత్సరం నుండి రఘు సైనిక్ ఇంటర్నేషనల్ పాఠశాల పేరుతో తరగతులు నిర్వహిస్తున్నారని తక్షణమే ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తూ. ఇష్టాను రీతిగా విద్యార్థుల వద్ద 30 నుండి 95 వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యాశాఖ అధికారుల ఉత్తర్వులు బేఖాతరు చేస్తున్న రఘు సైనిక్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా గుర్తింపు లేకుండా. అనేక పాఠశాలలు నిర్వహిస్తున్నారని విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఏకరువు పెట్టారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య ,నగర సహాయ కార్యదర్శులు వంశీ,ఆనంద్, నాయకులు జగదీష్, మహేష్ ,విష్ణు, ఉదయ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీ పెయిడ్ మీటర్లు వద్దు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్ : విద్యుత్ అధికారి.ఏఏఓ శేఖర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతూ గృహాలకు పెడుతున్న విద్యుత్ స్మార్ట్ ప్రీ ప్రైడ్ మీటర్ల రద్దు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి గృహ వినియోగ కనెక్షన్లకు స్మార్ట్ ప్రీ పైడ్ మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలి ఇప్పటికే అనేక రకాలుగా విద్యుత్ చార్జీల పెంపుతో వినియోగదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఇటువంటి తరుణంలో ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ప్రజానీకం పై భారం వేయడమే దీనివల్ల గృహ వినియోగదారులకు విద్యుత్ అదనపు భారం పడుతుంది. ప్రభుత్వం అదనపు లోడ్. పిక్ డిమాండ్ పేరిట. అన్ని కలెక్షన్లకు స్మార్ట్ ప్రీ పెయిడ్మీటర్లు బిగించాలని దిశలో అడుగులు వేస్తూ ఉంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకు తలోగ్గి ఇటువంటి విధానాలకు శ్రీకారం చుట్టడం బాధాకరం ప్రతినెల 200 యూనిట్లు పైబడి వాడే గృహ వినియోగ కనెక్షన్లకు తొలి దశలోనూ. మిగతా వారికి రెండో దశలోను. ప్రీపెయిడ్ మీటర్లు బిగించనున్నట్లు ఇందుకు ఆదాని కంపెనీకి టెండర్ ఖరారు కానున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల పై అధిక భారం ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. ఇంతకు ముందు కూడా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని తీసుకువచ్చి రైతన్నల మెడకు ఉచ్చు బిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సిపిఐ పార్టీగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము కావున ప్రభుత్వం వెంటనే తెలియజేస్తున్నాము లేనిపక్షంలో ప్రభుత్వ మనకి తగ్గేంత వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని పరిష్కారాల కొరకు ఉద్యమిస్తాం అని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్ తీపేస్వామి, నర్సింహులు , మరెన్న, అంజి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల నిర్వహణ

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని చీకలగురికి గ్రామంలో అపారి శుద్ధ్యం మెరుగుపడేనా వార్తా శీర్షికకు మం గళవారం పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ మూనాఫ్ గ్రామ సర్పంచ్ కె. పద్మావతి స్పందించి గ్రామ పంచాయతీ నందు డ్రైనేజీ కాలువలు ఉన్నా చెత్తా చెదారం దోమల నివారణకు ఫాగింగ్ మరియు, కాలువలలో బ్లీచింగ్ చల్లడం జరిగింది అని వారు తెలిపారు.

20 మామిడి చెట్లు నరికివేత

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోనిసలకం చెరువు గ్రామానికి చెందిన దళిత సూర్యనారాయణ రైతు పొలంలో సోమవారం రాత్రి 20 మామిడి చెట్లను గుర్తు తెలియని దుండగులు నరికి వేశారు, దీంతో రైతు సూర్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు కేసు దర్యాప్తు చేసి దుండగులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని శింగనమల ఎస్సై బాలకృష్ణయ్య తెలిపారు చేతికొచ్చిన మామిడి చెట్లు నరికి వేయడంతో తీవ్రంగా నష్టపోయానని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు గ్రామ వాలంటీర్లు

విశాలాంధ్ర-రాప్తాడు : ప్రభుత్వానికి, ప్రజలకు గ్రామ వాలంటీర్లు వారధులని, వారి ద్వారానే అన్ని రకాల సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందుతున్నాయని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధన దిశగా సీఎం జగన్ పథకాలు ప్రవేశపెడుతున్నారని, ఇందులో భాగంగా సచివాలయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ వాలంటీర్లు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో సిఫార్సులుంటేనే పథకాలు అందేవని, ప్రస్తుతం అర్హతలు ఉంటే చాలు...వాలంటీర్లు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి వివరాలు సేకరించి పథకాలు మంజూరు చేయిస్తున్నారని అన్నారు. మరోసారి జగనన్నను సీఎం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో భాగంగా సేవావజ్ర, సేవారత్న సేవామిత్ర అవార్డులు పొందిన వాలంటీర్లకు శాలువాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, ఈఓఆర్డీ ఎస్.మాధవి, ఏఓ రత్నాబాయి, జెడ్పీటీసీ పసుపుల హేమావతి, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, వైస్ ఎంపీపీలు, కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీపీ యోగేశ్వరి, ఎంపీడీవో నిర్మలాకుమారి, ఏపీవో శ్రీనివాసులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కూలీలతో మాట్లాడుతూ , పనులు కల్పించడానికి ఎవరైనా డబ్బులు అడిగిన, డిమాండ్ చేసిన తమ దృష్టి తీసుకొని రావాలని తెలిపారు. ఉపాధి పనులు పారదర్శకంగా నిర్వహించాలని కూలీలతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేయకూడదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు క్షేత్ర సహాయకులు కూలీలందరికీ పనులు కల్పించాలన్నారు ఉపాధి పని పనిచేసే కూలీలందరూ మస్టర్లలో సంతకాలు సక్రమంగా చేయాలని సూచించారు.

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - యాడికి : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు చేనేత కార్మికులతో కలిసి మంగళవారం డిప్యూటీ తహసిల్దార్ బాలమ్మకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో వ్యవసాయం తర్వాత చేనేత వృత్తిపై వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. జిల్లాలో 50 వేలకు పైగా మగ్గాలు ఉండగా యాడికి మండలంలో ఏడు వేలకు పైగా మగ్గాల పై ప్రత్యక్షంగా 50వేల కుటుంబాలు పరోక్షంగా లక్ష యాభై వేలకు పైగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే చేనేత కార్మికులకు బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించి చేనేత కార్మికుల ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తామని, చేనేత కార్మికులకు లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు ముద్ర రుణాలు ఇస్తామని, చేనేత రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని, ఆసుపత్రి కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, చేనేత వృత్తిలో పనిచేస్తున్న కార్మికులకు ఆదాయ మార్గాలు పెరిగే విధంగా ముందుకు పోతామని ఎన్నో హామీలు ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వచ్చిన తర్వాత 200 కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించి చేనేత కార్మికుల హామీలన్నీ మరిచారన్నారు ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బషీర్ అహ్మద్, శ్రీనివాసులు, మోహన్, సంజీవులు, షామీర్ భాష హనుమప్ప మహబూబ్ బాషా, కిషోర్ శేఖర్ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు : కోతల్లేని విద్యుత్తును సరఫరా చేస్తామని చెప్పి ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం అనధికార విద్యుత్ కోతలు విధించడం దారుణమని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా ఆగ్రహం వ్యక్తంచేశారు. మండలంలోని హంపాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కోతలు లేని కరెంటు ఇస్తున్నట్లు జగన్ ప్రభుత్వం లేని గొప్పలు చెప్పుకుంటోందని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వం 10 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచి మిగులు విద్యుత్తు ఉంచారన్నారు. జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు 7 సార్లు ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచి రూ.37000 కోట్ల అదనపు భారం వేశారని విమర్శించారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగించాలని ప్రణాళిక సిద్ధం చేశారని, రైతులు మోటార్లకు మీటర్లు బిగించడానికి వస్తే మీటర్లు ధ్వంసం చేయాలని, దానికి టీడీపీ మద్దతు ఇస్తుందన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని, అనధికార విద్యుత్ కోతలను ఆపి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం వచ్చిన ఈదురు గాలులకు అనేక గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి సరఫరా ఆగిపోయిందని ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, గంగలకుంట రమణ, కిష్ట, ఎంపీటీసీలు జాఫర్ ఖాన్, రవి, నాయకులు మరూరు గోపాల్, వెంకటరాముడు, ఇంద్ర, కేశవ, బోగినేపల్లి రమేష్, ఉజ్జినేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరంలో ఇంటర్లో అత్యధిక ప్రతిభ కనబరిచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఇదే కళాశాలలో 1987- 89 ఇంటర్మీడియట్ చదివిన మిత్రుల బృందం ఐదు మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున నగద బహుమతిని అందజేశారు. మంగళవారం జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మమత ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన కె దేవి బైపిసి 975, పూజిత ఎంపీసీ 910, కె గణేష్ బైపిసి 826,ఎం గణేష్ బైపిసి 826, మహేష్ ఎంపీసీ 905 మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మమత మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం హర్షణీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ ప్రసాద్ రెడ్డి తో పాటు, కళాశాల సిబ్బంది 87 బ్యాచ్ ఇంటర్ విద్యార్థుల మిత్ర బృందం పాల్గొన్నారు.

తాగునీటి పథకాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కూడేరు : సత్యసాయి సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ కూడేరు ప్రాజెక్ట్ శ్రీరామ్ రెడ్డి తాగునీటి పంప్ హౌస్ లను మంగళవారం కలెక్టర్ గౌతమి రెడ్డితనిఖీ చేసి అక్కడ ఉన్న సమస్యలను ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఇ. ఇషాన్ భాషా మరియు ఈ.ఇ. జోహార్ కుమార్.లను. వివరాలు అడిగి తెలుసుకు న్నారు సత్య సాయి నీటి పథకంలో మోటర్లు ఎందుకు పనిచేయడం లేదు అని అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ఇన్ని రోజులు అయినా మీరు ఎందుకు కొత్త మోటర్లు తెప్పియట్లేదని కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరామ్ రెడ్డి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ శివారెడ్డి పనులు సరిగా చేయటం లేదని వర్కర్లు చెప్పడంతో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఇషాన్ భాషకు కాంట్రాక్టర్ గట్టిగా మీరు చెప్పి పని చేయించాలని ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, మే 2023

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంతవరకు మా పోరాటాలు ఆగవు

విశాలాంధ్ర - ధర్మవరం : వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేంతవరకు తాము పోరాటాలను ఇకముందు తీవ్రంగా కొనసాగిస్తామని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాం నాయుడు, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మార్వో కార్యాలయ ఆవరణ ముందు ఒక్కరోజు రిలే నిరాహార దీక్షను ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ దీక్ష ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. అనంతరం రఘురాం నాయుడు, భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతినెలా ఒకటవ తేదీనే జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం దారుణమన్నారు. ప్రభుత్వ యొక్క పథకాలను సక్రమంగా ప్రజలకు అందించే వారే ప్రభుత్వ ఉద్యోగులని, మరి నెల అంతా విధులు కొనసాగించి, జీతాలు రాకపోవడం కు కారణం ఏమిటనీ ?వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేటికి నాలుగు సంవత్సరాలు గడిచిన, ఆ హామీని నెరవేర్చకపోవడం ఏమిటని వారు మండిపడ్డారు. బకాయి పడ్డ డీఏ, అలవెన్సు నేషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాల పట్లనే తాము ఈ దీక్షలు కొనసాగించడం జరిగిందని తెలిపారు. వార్డు సచివాలయ ఉద్యోగులకు 9 నెలల అరియర్స్ నోషనల్ ఇంక్రిమెంట్స్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దుపరిచి, ఓపిఎస్ను పునరుద్ధించాలని తెలిపారు. ప్రతినెల 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించేలా చట్టం కావాలన్నారు. ఎస్.ఎం.ఆర్, డైలీ వేజెస్, కంటిజెంట్ ఉద్యోగులను తక్షణమే రేగులరైజ్ చేయాలని తెలిపారు. 11వ పిఆర్సి ఒప్పందాలలో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను, డీఏ, ఎరియర్స్ను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఉద్యోగులు దాచుకున్న నిధులకు భద్రత కల్పించాలన్నారు. పదవీ విరమణ గావించిన ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజునే అన్ని ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, తాలూకా అధ్యక్షుడు శివయ్య ,కార్యదర్శి మహేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, వీఆర్వో సంఘం అధ్యక్షులు మహేశ్వరి, దేవి పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు చలపతి, వివిధ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, రెవెన్యూ విభాగం తిరుపాల్, గ్రామ వార్డు సచివాలయం తరఫున రంగనాయకులు, మల్లికార్జున, శ్రీనివాసులు, గౌతమి, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

108లోనే ఆడబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

విశాలాంధ్ర - అగళి : పురిటినొప్పులు రావడంతో 108 వాహనం ద్వారా ఆసుపత్రికి వెళ్లుతున్న మహిళ వాహనం లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మంగళవారం చోటుచేసుకొంది. వివరాలకేళితే మండల పరిధిలోని దోక్కలపల్లి గ్రామానికి చెందిన సిద్ధేష్ భార్య రాధమ్మకు సోమవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో ఆశ వర్కర్ భాగ్యమ్మ కుటుంబీకులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే 108 సిబ్బంది దొకలపల్లి గ్రామానికి చేరుకొని రాధమ్మను రోళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొళ్లుతున్నక్రమంలో మార్గమధ్యంలోనే 108 లోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది తిరిగి తల్లి బిడ్డలను క్షేమంగా దోకలపల్లి గ్రామానికి 108 సిబ్బంది చేర్పించారు ఈ సందర్భంగా 108 సిబ్బంది ఇఎంటి సుహేల్ లను పైలెట్ నరసింహమూర్తిలను అభినందించారు.

నాణ్యమైన వేరుశెనగ విత్తనాలను పక్కా పంపిణీ చేయాలి

- గ్రామ ప్రజల రోగులకు నాణ్యమైన వైద్యమును అందించాలి

- జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర - ధర్మవరం : నాణ్యమైన వేరుశెనగ విత్తనాలను పక్కాగా పంపిణీ చేయాలని, ఆ విత్తనాలతో రైతుల యొక్క పంటలు అధిక దిగుబడి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు ఆకస్మికంగా పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు లోగల వేరుశనగ విత్తన శుద్ధి కేంద్రాన్ని, మండల పరిధిలోని దర్శనమల రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత కలెక్టర్ ఆర్డిఓ కార్యాలయమునకు చేరుకొని, ఆర్డిఓ తిప్పే నాయక్ తో డివిజన్ పరిధిలోని పలు సమస్యల పై చర్చించారు. డివిజన్ ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేలా కృషి చేయాలని వారు సూచించారు. తదుపరి విత్తన శుద్ధి కేంద్రంలోని వేరుశనగ విత్తనాలను వారు స్వయంగా పరిశీలించారు. విత్తన శుద్ధికి ముందు, శుద్ధి తర్వాత తూకం వేసి వారు పరిశీలించారు. రైతులకు పంపిణీ చేసే వేరుశెనగ బ్యాగులలో ఎటువంటి తూకంలో తేడాలు ఉండరాదని సూచించారు. విత్తన శుద్ధి తర్వాత రైతుకు అందించే ప్రతి వేరుశెనగ బ్యాగు యొక్క బరువు 30 కేజీల 300 గ్రాములు విధిగా ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 29వ తేదీన జిల్లాలోని రైతులందరికీ కూడా వేరుశెనగ విత్తన పంపిణీని రైతు భరోసా కేంద్రాలలో తప్పక సకాలములో అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావుకు తెలిపారు. ధర్మవరంలో 4,200 క్వింటాళ్ల టార్గెట్ కు గాను ప్రస్తుతం 900 క్వింటాలు మాత్రమే సిద్ధమయ్యాయని, మిగతా బ్యాలెన్సు్ను తొందరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. తదుపరి విత్తన కేంద్రంలో వేరుశనగ మొలకలు యొక్క పద్ధతిని వారు పరిశీలించారు. ధర్మవరం డివిజన్ పరిధిలోని 71 ఆర్.బి.కె కేంద్రాలకు సకాలంలో వేరుశెనగ బ్యాగులను పంపేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులకు వేరుశనగ విత్తనాలు నాణ్యతగా ఉండేలా చూడాలని, ఆ బాధ్యత ప్రతి అధికారిదినని వారు సూచించారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు దొరలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతుకు ఒక వేరుశెనగ బ్యాగు రూ.1,674 లతో అందించాలని తెలిపారు. తదుపరి గిడ్డంగిలో గల వేరుశనగ బస్తాల యొక్క స్టాకు నిల్వ రిజిస్టర్ను కూడా వారు తనిఖీ చేశారు. వేరుశెనగ విత్తన పంపిణీకి సమయం తక్కువ ఉన్నందున సకాలంలో బస్తాలను పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలకు నాణ్యత గల వైద్యాన్ని అందించాలి... జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మండల పరిధిలోని దర్శనమల పీహెచ్సీ వైద్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దర్శనమల ప్రజలకు వైద్య సేవలు ఏమేమి అందిస్తున్నారు? అన్న వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత ద్వారా అడిగి తెలుసుకున్నారు. రోగులు నిరీక్షించు గది, రక్త పరీక్ష కేంద్రము, లేబర్ రూములను, మందు నిల్వ గది లను వారు పరిశీలించారు. ప్రతిరోజు ఓపి ఎంతవరకు వస్తుంది? ఈహెచ్సిలో చేసే వైద్య సేవలు ఏంటి? ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో మెడికల్ ఆఫీసర్ పుష్పలత ప్రతిరోజు 50-70 వరకు రోగులు వస్తున్నారని, జబ్బుకు తగ్గ మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తదుపరి కలెక్టర్ ఇక్కడ పాము కాటుకు కుక్క కాటుకు మందులు ఉన్నాయా? లేదా? అన్న వాటిని అడిగారు. తదుపరి సమాధానం రోగులకు తగ్గ మందులతో పాటు పాము కాటు, కుక్క కాటుకు కూడా ఇంజక్షన్లు మందులు ఉన్నాయని వైద్యులు తెలిపారు. అదేవిధంగా మహిళ ప్రసవాలు జరుగుతున్నాయా? లేదా? అని అడిగారు. స్పందించిన వైద్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రసవాలు జరగడం లేదని, ఇకనుంచి ప్రారంభిస్తామని తెలిపారు. రోగుల ద్వారా ఎటువంటి ఫిర్యాదులు అందకుండా చక్కటి వైద్యాన్ని అందించే బాధ్యత వైద్యులది, సిబ్బంది దేనని తెలిపారు. రక్త పరీక్షలు కూడా సక్రమంగా, నాణ్యతగా చేయాలని సూచించారు. రోగ నివారణలో అందరూ మంచి వైద్యాన్ని అందించినప్పుడే పీహెచ్సీకి మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తిప్పే నాయక్ , డి ఎం అండ్ హెచ్ ఓ.. కృష్ణారెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ.. సెల్వియా సాల్మన్, జిల్లా వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ పుష్పలత, ఎమ్మార్వో యు గేశ్వరి దేవి, ధర్మవరం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య, ఏపీ సీడ్స్ మేనేజర్ ధనలక్ష్మి, వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి, ఎంపీడీవో మమతా దేవి, పి.హెచ్.సి సూపర్వైజర్లు జయకుమారి, కామేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు, గ్రామ వ్యవసాయ అధికారి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై నిరసన

విశాలాంధ్ర- సత్యసాయి : జిల్లా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముందు మండల దేశం నాయకులు ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపు అనధికార విద్యుత్ కోతలపై మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి రైతులను మరింత అప్పుల్లో కొరుక్కు పోవడానికి జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక రూపొందించారని అలాంటి నిర్ణయం వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో దేశం నాయకుల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిసుందర రైతులకు అండగా ఉండి అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిపయ్య, శుభ రత్నమ్మ, కన్వీనర్నరహరి నాయకులు అశ్వర్థ నారాయణ లీలావతి, మురళి, చంద్రశేఖర్ నాయుడు, హరీష్ పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో జగనన్న ఆణిముత్యాలు

విశాలాంధ్ర ధర్మవరం : ఇటీవల పదవ తరగతి నందు అత్యధిక మార్కులు సాధించిన మొదటి మూడు స్థానములు జగనన్న ఆణిముత్యాలుగా ఎంపిక కావడం జరిగిందని ఎంఈఓ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడం జరిగిందని, అందులో మొదటి బహుమతి.. ఏపీ మోడల్ స్కూల్.. జింక ఆదిశంకర్..586, బాలం సాయి ప్రసాద్..586, బి ఎస్ ఆర్ బాలుర ఉన్నత పాఠశాల, మదన మురళీకృష్ణ..586 మార్కులు.. ఏపీ మోడల్ స్కూల్ ధర్మవరం, ఇక రెండవ బహుమతిలో ఏపీ మోడల్ స్కూల్ ధర్మవరం.. కడపల కృష్ణ తులసి..585, మూడవ బహుమతిలో టి. మార్కులు మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల.. కొత్తపేట ధర్మవరం. అదేవిధంగా ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి స్థానంలో నీరు గంటి లతా..971 మార్కులు.. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల-ధర్మవరం, హెచ్ ఇ సి గ్రూపులో మొదటి స్థానం సాకే మరెన్న..698 మార్కులు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల. ధర్మవరం. సీసీ గ్రూపులో మొదటి స్థానం గుజ్జల మౌనిక..902 మార్కులు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల- ధర్మవరం. తదుపరి బైపిసి గ్రూపులో మొదటి స్థానం పందెం వార్షిక-972 మార్కులు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల- ధర్మవరం. లలో ప్రతిభను కనపరచడం జరిగిందని వారు తెలిపారు. ఈ విద్యార్థులందరికీ ఈనెల 25వ తేదీన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు నగదు బహుమతి అందజేయబడునని వారు తెలిపారు. కావున విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆయా పాఠశాల, కళాశాలల, హెచ్ఎం లు, ప్రిన్సిపాల్‌లు, టీచర్లు, అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు సూచించారు.

ఘనంగా బీజేపీ నాయకుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - హిందూపురం : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహా సంపర్క్ అభియాన్ మేడికుర్తి హరి జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, బంధుమిత్రులు, స్నేహితులు, పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు మినిస్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సీడ్స్ సభ్యులు రమేష్ రెడ్డి, ప్రజా పోరు అసెంబ్లీ కన్వీనర్, చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు చలపతి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జన్మదిన శుభ సందర్భంగా మేళాపురం క్రాస్ లో తెలుగు తల్లి విగ్రహం ప్రాంతంలో ప్రముఖ పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడికుర్తి హరి మాట్లాడుతూ, నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపాడు. నా జన్మదిన శుభ సందర్భంగా ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర నాయుడు చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చా కోస్తా జోనల్ ఇన్చార్జ్ బడబాగ్ని అమర్ దేవేంద్ర రాజు, మహిళ నాయకురాలు భాగ్యలక్ష్మి గౌడ్, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ఉదయ్, అశోక్ , లేపాక్షి బద్రి చిలమత్తూరు మండల మహేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - బుక్కపట్నం : దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని తెదప సీనియర్ నాయకులు పెద్దిరాసు సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్. పిసి గంగన్నలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా తెదేప సీనియర్ నాయకులు పెద్దరాసు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాల్లో ప్రత్యేకతను చాటుకొని తనదైన ముద్ర వేసుకున్న గొప్ప మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన అడుగుజాడల్లో నేటి తరం యువత పయనించాలని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం తెదేపా పార్టీలోని సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించార.. రాబోయే రోజుల్లో టిడిపి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని తెదేపా ప్రభుత్వ ఏర్పడుతూనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు అల్లా బకాష్, మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, వేలూరు కేశన్న, రఘుపతి, శ్రీనాథ్, రామనాయుడ,, భాస్కర్ రెడ్డి , పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు .

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

విశాలాంధ్ర - సికేపల్లి : మండల పరిధిలోని బసంపల్లి గ్రామంలో శ్రీధర్ (12) అనే విద్యార్థి మంగళవారం ఈతకు వెళ్లి మృత్యువాత పడిన సంఘటన మంగళ వారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే బసంపల్లి గ్రామానికి చెందిన బలిజ సుబ్బరాయుడు కుమారుడు శ్రీధర్ మంగళవారం మధ్యాహ్నం ఈత కోసం మిత్రులతో కలిసి ఓ బావి వద్దకు వెళ్లాడు ఈత ముగించుకుని శ్రీధర్ అక్కడే ఉన్న తొట్టి మీద కూర్చునీ సేద తీర్చుకుంటూ ఉన్నాడు ఈ క్రమంలో ప్రమాదవశాత్తు శ్రీధర్ తొట్టి పై నుండి కింద పడి తలకు బలమైన దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని విగత జీవిగా పడి ఉన్న కుమారుడినిచూసి వారు బోరున విలపించారు సీకేపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పంచనామా నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిఇంచారు.

అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తాం

- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీలక మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు జనసేన పార్టీ సమ న్యాయం చేస్తుందని, ఆ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు 38, 39 వార్డు లలో పర్యటించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు గడిచిన రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని, రాష్ట్ర ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించుటలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఈ అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మా పార్టీ అధికారంలోకి వస్తే చేనేత కార్మికులను, మైనారిటీ, బిసి, ఎస్సీలను, భవన కార్మికులను తదితర వర్గాల వారిని ఆదుకొని, తప్పక అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయం తర్వాత దేశంలో రెండవ స్థానం ఉన్న చేనేత పరిశ్రమ నేడు కుంటుపడిందని, చేనేత కార్మికులకు జీవనోపాధి కూడా కష్టతరమైందని, నేసిన చీరకు గిట్టుబాటు ధర లేకపోవడం, మోడీ సరుకులు ఆకాశాన్ని అంటడం లాంటివి జరిగాయని, దీంతో చేనేత కార్మికులు ఆకలి చావులు లేదా ఆత్మహత్యలు చేసుకోవడం దారుణం అని తెలిపారు. ఇంత జరిగినా రాష్ట్ర ప్రభుత్వం తూతూ మంత్రంగా చర్యలు చేపడుతుందే తప్ప శాశ్వత పథకాల వారి అభివృద్ధికి బాట వేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడితే ప్రజలు స్వాగతిస్తారని తెలిపారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ

విశాలాంధ్ర - రోద్దం : సత్యసాయి జిల్లా స్థానిక మండల సర్వసభ్య సమావేశం వెలుగు కార్యాలయ సమావేశం భవనంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన కొనసాగించారు ఈ సందర్భంగా కలిపి, రోద్దం, సింగిల్ విండో చైర్మన్లు శ్రీనివాసులు లక్ష్మీనారాయణ రెడ్డి ఎంపిటిసిలు బాలాజీ, సమావేశంలో విద్యుత్, ఉపాధి, అంగన్వాడి, విద్య, వైద్య, వ్యవసాయం,రహదారులు ఇంటి నిర్మాణాలు మౌలికవసతులపై ఆయా శాఖల అధికారులతో సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించాలని సమావేశంలో చర్చించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరసయ్య, ఎంపీడీవో రాబట్ విల్సన్, డాక్టర్ జగదీష్ బాబు, ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసమూర్తి, వ్యవసాయ అధికారి నివేదిత మండల స్థాయి అధికారులు సిబ్బంది ఎంపిటిసిలు సర్పంచులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

విశాలాంధ్ర - పుట్టపర్తి : మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలో వివిధ సంక్షేమ పథకాల అమలపై మరియు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై. సమగ్ర నివేదికలు సిద్ధం చేయుటపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ పథకాల నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళిక బద్ధంగా అధికారులు పని చేయాలిలక్ష్య సాధనలో పురోగతి లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు . నాడు నేడు పనులు వేగవంతం చేయాలని, స్కూల్ తెరిచే నాటికి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమానికి చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మహిళా పోలీస్ మరియు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి ఏవైనా సమస్యలు గుర్తించినచో వాటిని కన్సిస్టెంట్ రిథమ్ యాప్ లో అప్లోడ్ చేసి వాటి పరిష్కారం సత్వరమే జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఏవైనా పెండింగ్ ఉంటే వాటిని మూడు రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా బెనిఫిషరీ ఔట్ రీచ్ ప్రోగ్రాం సర్వే లో బాలింతల సర్వేలో వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని రాబోయే రెండు రోజుల్లోపు పురోగతి ఉండాలని సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డిఎంహెచ్ఓ సర్వే సకాలంలో పగడ్బందీగా జరిగేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. 6- 19 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు, 0-5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ నమోదుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఆస్పత్రి, ఏరియా ఆసుపత్రి, పీహెచ్సీ, సిహెచ్,సి అర్బన్ హెల్త్ సెంటర్స్ లలో పుట్టిన పిల్లలకు సత్వరమే జనన ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని తదనుగుణంగా ఆధార్ నమోదుకు చర్యలు చేపట్టాలని, ఆదేశించారు. ఏపీ సేవ యొక్క సేవలు మరిన్ని పెంచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, వైద్య శాఖ ను సమీక్షిస్తూ అసంక్రమిత వ్యాధుల సర్వే వివరాలను ఆన్లైన్ యాప్ లో అప్లోడ్ చేయాలని సంబంధిత వైద్య అధికారులు వారి ఏఎన్ఎం లను సమీక్షించుకొని రేపటి రోజుపూర్తి చేయాలని ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని ఇందులో ఓపి మరియు ఫాలో అప్ యాక్షన్ సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమం ద్వారా డిజిటల్ అక్నాలజీమెంట్ పనులు 100% పూర్తి చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. పై కార్యక్రమాలలో ఎటువంటి అలసత్వం నిర్లక్ష్య వైఖరి కనిపించినా చర్యలు తప్పవని అందరూ అధికారులు బాధ్యతాయుతంగా లక్ష్యాలను అందిపుచ్చుకునేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని ఉన్నత స్థాయిలో ఈ అంశాలన్నీ సమీక్షిస్తున్నారని, లక్ష్యాలను అందిపుచ్చుకోవాలి అని హెచ్చరించారు. ఈ సమీక్షలో సిపిఓ విజయ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, డిఎంహెచ్ఓ ఎస్ వి కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి లలిత కుమారి, బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గ్రామ వార్డుల నోడల్ అధికారి శివారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ యువ వాణి. ఎస్ సి పి ఆర్ గోపాల్ రెడ్డి విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు

మున్సిపల్ పాఠశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - ధర్మవరం : ప్రభుత్వం పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు జగనన్న ఆణిముత్యాల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ ఆణిముత్యములో పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్ఆర్ బాలుర మున్సిపల్ ఉన్నత పాఠశాల లో బాలం సాయి ప్రసాద్ ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 586 మార్కులు సాధించడం జరిగింది అని, ఈ విద్యార్థి జగనన్న ఆణిముత్యాలకు ఎంపిక కావడం జరిగిందని బిఎస్సార్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం. రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు పాఠశాల కమిటీ, ఆ విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అణ్ణమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర లేపాక్షి : బెంగళూరు మహా నగరం లో వెలిసిన అణెమ్మ దేవతకు చోళసముద్రంలో గ్రామస్తులు మంగళవారం ఉదయం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అణ్ణమ్మ దేవతను ఆంధ్రలోకి మొట్టమొదటిసారిగా చోళసముద్రం గ్రామస్తులు తీసుకురావడం విశేషం. అయితే గ్రామంలో గ్రామోత్సవంను నిర్వహించి అణ్ణమ్మ దేవతతో పాటు స్థానిక చౌడేశ్వరి దేవి అమ్మవారిని కూడా ఊరేగింపు చేసారు. గ్రామంలో ప్రతి కుటుంబంవారు అమ్మవారులకు విశేషంగా పూజలు నిర్వహించారు. అత్యంత మహాత్యం గల అద్దెమ్మ దేవతను గ్రామంలోకి రావడంతో అరిష్టాలు జరుగకుండా వుంటాయని, గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయంను వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నందినితో పాటు ఎంపిపి వెంకటరత్నమ్మ, సర్పంచ్ నాగేంద్ర, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు గోపాలరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర - మడకశిర : ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పస్వామి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏఆర్ రొప్పం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీని 90 శాతం అమలు చేశారని పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు తన 14 సంవత్సరాల కాలంలో చేయలేని అభివృద్ధిని జగన్మోహన్ రెడ్డి కేవలం నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే రాష్ట్ర అభివృద్ధిని చేసి చూపించారని కీర్తించారు.గతంలో ప్రభుత్వ సేవలను పొందాలంటే కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉండేదని అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులు వాలంటీర్లు ప్రజల గుమ్మం దగ్గరికి పోయి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలియజేశారు. అవ్వ తాతలకు నెలనెలా పింఛన్లు సరిగా అందుతున్నాయో లేదో ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలోని ప్రతి లబ్ధిదారులకు లక్షల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా గడపగడపకు సంక్షేమ ఫలాలు అందాయని రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 175 సీట్లను అత్యధిక మెజార్టీతో గెలిచి రాష్ట్రంలో క్లీన్ స్వీప్ చేస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, ఎంపీపీ కవితా సత్యనారాయణ,జడ్పిటిసి సరోజమ్మ గారి మూర్తి, ఆమిదాలగొంది సర్పంచ్ గీత అంజన్ మూర్తి,మాజీ ఎంపీపీ బజ్జప్ప,వైస్ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి, సర్పంచ్ హనుమంత గౌడ్, నాయకులు జిల్లెడగుంట మంజునాథ్,శ్రీరామ్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ లు బాబు,కిష్టప్ప, పంచాయతీ సెక్రటరీ కృష్ణమూర్తి,సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.